# చిన్నారి మనసు






"ఇదిగో ఒక మాట చెప్తాను వింటావా ?" అన్నాడు యాదయ్య.

"ఎందీ ?" అంటూ ప్రశ్నార్థకంగా చూసింది నర్సమ్మ.

"అక్షేనేఃమనింట్లో కిరాయికి ఉన్నవాళ్ళని వెళ్ళి పొండి ని చెప్పాలి"

'అంటే యిల్లు కాళీ చెయ్యమనా ?"

"అవునే. ఆళ్ళేమో ఆంధ్రోళ్ళు. మనం తెలంగాణోళ్ళ మయితిమి. ఆళ్ళకీ. మనకీ దోస్తీ కుదరదు ఆళ్ళ వింకా యింట్లో వుండనిస్తే మని మనోళ్ళు గోలపెడుతున్నారు."

"ఇన్నాళ్ళు కుదిరిన దోస్తీ యిప్పు డెందుకు కుదరదు ? ఉండపళంగా ఆళ్ళ నెల్లిపొమ్మని యిల్లు కాళీగా ఉంటే డబ్బెక్కడనుండి వస్తుంది. అప్పుడు మనోళ్ళు యిస్తారా ? ఇన్నాళ్ళు సఖ్యంగా ఉంది. యిప్పుడు వెళ్ళిపొమ్మంటే పోరగాళ్ళతో ఆళ్ళెక్కడికిపోతారు "

"ఎక్కడికో అక్కడికి పోతారు, మన కేమి.

అళ్ళ దేశం పొమ్మను."

చిత్రంగా చూసింది నరసమ్మ. ఇదెక్కడి గొడవ? పట్నంలో గోల చాలకుండా యింట్లోకి కూడా తెచ్చిపెట్టారే అనుకుంటూ "సరే చెప్తాలే" అంది.

"వాళ్ళను సాయంత్రంలోపుగా వెళ్ళిపొమ్మను. మళ్ళీ రవి వస్తాడు" అన్నాడు యాదయ్య.

* * *

"బుజ్జీ నీకేం తెచ్చానో చూడు" అంటూ తలుపు తట్టబోయాడు రవి.

నిశ్శబ్దంగా ఉంది ఆ వాటా, ఎక్కడికి వెళ్లారు అనుకుంటూ గదులన్నీ చూశాడు. సామానుకూడా లేదు. "అమ్మా!" అంటూ తల్లి దగ్గరకువెళ్ళి "ఏం జరిగిందని" ప్రశ్నించాడు.

"ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోయారు" అందిక్లుప్తంగా నిర్లిప్తంగా.

"సరిగా వివరం చెప్పమ్మా. నాతో చెప్పకుండా ఆ అన్నయ్యగారు యిల్లు కాళీచెయ్యరు. మీరు వెళ్ళిపొమ్మన్నారా? వాళ్లు యిల్లు ఎక్కడ తీసుకున్నారు? ఎప్పుడు వెళ్ళిపోయారు? ఏదో జరిగి ఉంటుంది చెప్పమ్మా' అంటూ బ్రతిమాలాడు రవి.

"వాళ్ళకు యింకా యిల్లు దొరికిందీ, లేనిదీ తెలియదు రవీ. మీ నాయన చేశాడిదంతా! సామానులు రిక్షాలో పెట్టించుకుని వెళ్ళిపోయారు. ఎక్కడికి వెళ్ళారో, ఏం యిబ్బంది పడుతున్నారో" అంది నరసమ్మ.

"అమ్మా! నాయన సంగతి నీకు తెలియంది కాదు. రాజకీయాలంటూ యిన్నాళ్ళూ యింటి విషయాలు అశ్రద్ధ చేశారు. ఇప్పుడు యింట్లోనే రాజకీయాలు మొదలుపెట్టారు. నిరుడు పి.యు.సి.లో ట్యూషను పెట్టించమంటే విన్నారా? నేను "పాసవుతానో లేదో" అనిభయపడేరోజుల్లో అన్నయ్యగారు శ్రద్ధతీసుకుని ప్రతి రోజూ పాఠాలు చెప్పారు. ఫస్టు క్లాసులో పాసయిన రోజున నువ్వూ నాయన ఏమన్నారు?" బాబూ! మా రవి నీ తమ్ముడేఅనుకో! స్వంత అన్నయ్యకూడా తన తమ్ముడిని గురించి యింతశ్రద్ధతీసుకోలేడు"అన్నారు అంటే అన్నయ్యగారిని మీ కొడుకుగా భావించినట్లేకదా! అలాంటివాడు ఈ రోజునమీకు పగవాడయ్యాడా?" అన్నాడు రవి ఆవేశంగా.

నిశ్శబ్దంగా ఉండిపోయింది నరసమ్మ. రవికి ఏం చేయాలో తోచలేదు. కాసేపు ఆలోచిస్తూ అటూ, ఇటూ పచార్లు చేసి క్షణం ఆగి "అమ్మ వాళ్ళు ఎన్ని గంటలకు వెళ్ళిపోయారు?" అన్నాడు.

"నాలుగ్గంటలు కావచ్చు' అంది నరసమ్మ.

వాచీ చూసుకున్నాడు రవి. ఆరుగంటలయింది. ఈ రెండు గంటల్లో వాళ్ళకు యిల్లు దొరకటం అసంభవం. మామూలు రోజుల్లోనే హైదరాబాద్‌లో యిళ్ళు దొరకటం కష్టం. ఇప్పుడు ఆంధ్ర, తెలంగాణా అంటూ విభేదాలు చూపుతున్న ఈ రోజుల్లో ఎక్కడ చూసినా హింస, అరాచకం ప్రాణాలకు ఆస్తులకు రక్షణ విషయంలో అనుమానంగా ఉన్న ఈ తరుణంలో అన్నయ్య ఎక్కడికి వెడతాడు? మా యింట్లో ఉండమని ఎవరు ఆదరిస్తారు.

చెప్పులు వేసుకుని చకాచకా నడవటం మొదలుపెట్టాడు. కొంచెం దూరంవెళ్ళి వెనుదిరిగి వచ్చి సైకిలు తీసుకుని బయలుదేరాడు రవి.

ఆంధ్రా కాలనీ ప్రవేశించాడు రవి తన తండ్రి మూర్ఖత్వాన్ని తిట్టుకుంటూ. ఎక్కడైనా సామానులతో రిక్షాలు చంటిపిల్లడితో తల్లి, ప్రక్కన అన్నయ్య కడపడతారేమోనని ఆసక్తితో, ఆందోళనతో వెతుకుతున్నాడు. చీకటి ఛాయలు ప్రకృతిని అలుముకున్నాయి. కరెంటుపోవడంతో యెక్కడా వెలుతురు కానరాక ఒక చెట్టుదగ్గర రాతి దగ్గర కూర్చుండిపోయాడు రవి. వేసవి కాలం అవటంతోనూ, యింతసేపు తిరగటంతోను అతనికి విపరీతమయిన దాహంగా ఉంది. అన్నయ్య వాళ్లు కనిపిస్తారన్న ఆశకూడా లేకుండా పోయింది. అన్నయ్యవాళ్ళతో ఆత్మీయతా భావం ఈ నాటిదా! నాలుగు సంవత్సరాలనుండి సహోదరులవలే మెలుగుతూ యివ్వాళ వారిని తరిమివేసిన తమను భగవంతుడు కూడా క్షమించలేడు. "రవీ ఈ టిఫిను నీకిష్టంకదూ! కొంచం తినవూ" అని బ్రతిమాలే వదిన, మూడేళ్ళ వయసులో ముద్దు పలుకులతో "బాబాయ్! నీ సైకిల్‌మీద నన్నొకత్రిప్పువేయవూ"

---

* ఓ కుటుంబరావు మధ్యాహ్నం యింటికిరాగానే గడియారం ఠంగు ఠంగుమని రెండు కొట్టింది. "అయ్యో... తమకిద్దరు ఆడపిల్లలు పుట్టారు" అన్నది మంత్రసాని లోపల్నించి వస్తూ.

"రక్షించావు ప్రభు?........రెండింటికి యింటికి వచ్చేసరికి యిద్దరు పుట్టారు. కొంప దీసి పన్నెండింటికి వచ్చివుంటే, అమ్మ బాబో.... పన్నెండుమంది." అంటు గుండె బాదుకున్నాడు.

---

అని అడిగే బుజ్జీ. "భయపడకూడదు రవీ! ఈ చదువుకు నువ్వు భయపడటం ఏమిటి? నీకే నీ పుస్తకాలు జడవాలి." అనే అన్నయ్య ఎలా మరవగలను వీళ్ళను. వీళ్ళను చూడకుండా యింటికి మాత్రం చస్తే వెళ్ళను. అనుకున్నాడు రవి.

ఒక్కసారిగా లైట్లు వెలిగాయి. ఎక్కడైనా అడిగి కొంచెం మంచినీళ్ళు త్రాగి మళ్ళీ వెదకటానికి నిశ్చయించుకున్నాడు కాని దేహం స్వాధీనంలోకి రావటం లేదు. కళ్లు మూసుకు పోతున్నాయి. ప్రొద్దున్న ఎనిమిది గంటలకు చేసిన భోజనం అతనికిక శక్తిని మిగల్చలేదు. నెమ్మదిగా ప్రక్కకి పడుకున్నాడు నేలమీద.

* * *

ఎక్కడ అడిగినా యిల్లు దొరకలేదు. రిక్షావాళ్లు విసుక్కుంటున్నారు. పోనీ యిల్లు అద్దెకు దొరక్కపోయినా రెండురోజుల పాటు ఎవరైనా ఆశ్రయం యిచ్చినా చాలుండును. చివరి ఆశగా ఆంధ్రాకాలనీ ప్రవేశించాడు ప్రకాశం. కొంచెం లోపలికి వెళ్ళిన తరువాత "అమ్మా! అక్కడ పడుకున్నది బాబాయి లాగ లేదూ!" అన్నాడు బుజ్జి.

"బాబాయికి యిక్కడ పడఉండాల్సిన అవసర ఏమిట్రా" అంది సుజాత.

"నాకు కూడా అలానే అనిపిస్తోంది అదిగో ప్రక్కన సైకిలు కూడా ఉంది. అయినా ఒకసారి చూసి వస్తాను" అంటూ రిక్షా దిగి వెళ్ళాడు ప్రకాశం.

"సుజాతా ఆ వాటర్ బాటిలు యిలా తీసుకురా" అని పిలిచాడు ప్రకాశం.

బాటిల్ నీళ్ల కాళీచేసి అని అందించిన వ్యక్తిని గుర్తించి 'అన్నయ్యా!" ప్రకాశాన్ని కౌగలించుకుని కన్నీళ్ల కార్చాడు రవి.

"ఇక్కడ ఉన్నావేమిటి రవీ' అన్నాడు ప్రకాశం రవి కన్నీళ్ళు తుడుస్తూ.

"మీ కోసమే వెదుకుతున్నానన్నయ్యా" అన్నాడు రవి.

ఈసారి ప్రకాశం కళ్ళు చెమర్చాయి. మనుష్యుల ప్రవర్తన ఎంత చిత్రంగా ఉంటుంది. ఉన్నపాటుగా తండ్రి వెళ్ళగొడితే కొడుకు వెదకటానికి వచ్చాడు.

"పదండి అన్నయ్యా యింటికి వెడదాం" అన్నాడు రవి.

"ఇక్కడయినా ఇల్లు దొరుకుతుందేమో చూద్దాం రవీ" అన్నాడు ప్రకాశం.

"సరే పదండి నేనుకూడా మీతో ఉంటాను."

ఇంటింటిదగ్గరా నిలబడి అడగటం ఎంత అవమానంగా భావించినా అడగక తప్పలేదు. అయినా నిరాశే ఎదురవుతోంది.

ప్రకాశానికి ఏం చెయ్యాలో తోచటంలేదు. ఒక ప్రక్క సామానులు, యింకొకప్రక్క బుజ్జి, సుజాత వాళ్ళను ఊరు పంపించటానికి బస్సులు, రైళ్ళు లేవు.

ఒక యింటిదగ్గర "దయచేసి మీరు ఒక్కగదన్నా యివ్వాలండి. మమ్మలను యింటివాళ్ళు ఉన్నపాటుగా వెళ్ళిపొమ్మన్నారు. మీరు వాడుకునే గదుల్లో చిన్నది ఒకటయినా కారుణ్యదృష్టితో ఇస్తే మీ మేలు మరచిపోము" అంటూ బ్రతిమాలాడు రవి యింటిగలాయనను.

చివరకు ఆయన ఏ కళ నున్నాడో ఒక గది, వరండా యివ్వటానికి వొప్పుకున్నాడు.

రవీ, ప్రకాశం చకచకా సామాన్లు సర్దివేశారు. సుజాత వంట ప్రయత్నం మొదలుపెట్టింది. ఇంటివాళ్ళుకూడా సహాయం చేశారు.

"వదినా! నేనిక్కడే భోజనం చేస్తాను" అన్నాడు రవి

"భోజనం పెట్టకుండా నిన్నెక్కడికి పంపుతానోయ్" అంది సుజాత.

"ఎక్కడికి పంపాలని చూస్తున్నారేమిటి? నేనిక్కడే ఉంటాను. అన్నయ్య దగ్గర తమ్ముడుండకూడదా?"

"ఎందుకు ఉండకూడదు. నిక్షేపంగా ఉండవచ్చును. అమ్మా, నాన్న అనుమతి తీసుకుని." అంది సుజాత.

* * *

"పిల్లగాడింకా రాలేదేం" అంది నరసమ్మ.

"ఎక్కడికి పోయాడు" అన్నాడు యాదయ్య

"ఎక్కడికి పోయేది నాకు చెప్పలేదు. అప్పు డెప్పుడో కాశీచేసి వెళ్ళారనగానే అదేపోక పోయాడు.. మళ్ళీ ఇంతవరకు రాలేదు.

"పది గంటలు దాటిపోయింది. వచ్చేంచూస్తే రాగా లేదు. అసలు ఎందుకు పోనిచ్చావ్"

"నాతో చెప్పాడేంటి"

"నేనటుపోయి చూసి వస్తాను. ఈ లోపల వాడు గనుక వస్తే మళ్ళా నా కోసం పంపమాకు"

"అట్లనే" అంటూ చతికిలపడింది నరసమ్మ.

అరగంటసేపు వెదికి యింటికి తిరిగి వచ్చాడు యాదయ్య. కొడుకింకా యింటికి రాలేదని తెలిసి అతనికి భయం కలిగింది. ఉన్నది ఒక్క సంతానం. ఇంకొక సమయంలో అయితే 'సినిమాకి వెళ్ళి ఉంటాడులే', 'స్నేహితుడి యింట్లో ఉండి ఉంటా' డనో సరిపుచ్చుకునేవాళ్ళు. కాని ప్రస్తుతం జరుగు తున్న అలజడులతో అలా సరిపుచ్చుకునే ధైర్యం లేకపోయింది. 'ఏమయిపోయాడో' అనే విపరీత మయిన ఆందోళనతో ఈ పరిస్థితికి ఒకరి కొకరు 'నువ్వే కారణం' అనుకుంటూ ఆ రాత్రంతా గడి పారు యాదయ్యా, నరసమ్మా.

తెల్లవారింది. రవి జాడ తెలియలేదు. నరసమ్మ రాగాలు మొదలుపెట్టింది. యాదయ్య మళ్ళీ వెదక టానికి బయలుదేరాడు.

* * *

ప్రకాశం ఆఫీసుకు వెళ్ళాడు. సుజాత యింటి వాళ్ళతో మాట్లాడుతోంది. బుజ్జిని తన ప్రక్కన పడుకోబెట్టుకుని ఆలోచిస్తూ ఉన్నాడు రవి. వీధుల్లో దుకాణాలు పెట్టటంలేదు. యింట్లో సరుకులకు యిబ్బందిగా ఉంది. బస్సులు తిరగటంలేదు. ఉద్యో గాలుచేసేవాళ్ళు ఆఫీసులకు వెళ్ళటం బ్రహ్మాండమై పోతుంది. ఈ పరిస్థితి నెలల తరబడి సాగుతోంది. యింకెన్నాళ్లు ఉంటుందోకూడా, చెప్పలేకుండా ఉన్నారు. ఈ పరిస్థితికి ఎవరు కారణం?

తలుపు చప్పుడయితే లేచివెళ్ళి తలుపు తీశాడు. ఎదురుగా తండ్రి.

"ఏందిరా ఇక్కడుండిపోయావ్! ఇంటికి రాకుండా?" అన్నాడు యాదయ్య.

"నేనిక్కడున్నానని మీ కెలా తెలిసింది." అన్నాడు రవి.

"ఆ మాత్రం తెలుసుకోలేనా" తన పలుకుబడి గుర్తుకు వచ్చింది కాబోలు ధీమాగా అన్నాడు యాదయ్య.

"సరే అయితేతెలుసుకున్నారుగా. ఇక వెళ్ళండి ఇక్కడ ఆంధ్రోళ్లు ఉన్నారు' అన్నాడు రవి.

"మరి నువ్వెందుకిక్కడ"

"నేనూ ఆంధ్రోడినే"

"ఎట్లా గవుతావ్"

"నాన్నా రాజకీయాలలో అనుభవమున్నవాడివి. నీకు తెలియదా! యిదివరలో ఈ విభేదాలు ఉన్నయ్యా! నేనింకా 'అంచరం ఒకటి' అనే దృక్పథంలో ఉన్నాను. రాజకీయంగా సమస్యలుంటే వాటిని తీర్చుకోవాలి కాని తోటి మానవులను ఒకరి నొకరు హింసించుకుంటే ఏం వస్తుంది. నా చదువు

(మిగతా 39 వ పేజీలో)

# రత్నాలరాసులు

## సత్యసందర్శనం

కలలో కనిపించింది సత్యం. తెల్లగా చల్లగావుంది. తెల్లవారి తెలుసుకుందా మనుకున్నాను దీపం వెలుగుతున్నట్టుంది. మనసుకు తగిలే కవిత్వపు గాలిలా చల్లగా వుంది. బాధితులయెద గుండెలో మెదిలే జాలిలా తెల్లగా వుంది. ఆకారం పొడుగ్గా వుంది. భూకంపం వచ్చినా చెదరని రూపు. మిన్ను విరిగి మీదపడినా బెదరని చూపు. స్థిరంగా వుంది. అజ్ఞానహరంగా వుంది. మాట మహా పెళుసుగా వుంది. ఎంతటివాణ్ణీ లక్ష్య పెట్టదు. కోటలో అంతరాంతరాల్లో కూచుని వుంది. వెలుపలికి అడుగుపెట్టదు. అందరినీ వల పిస్తుంది. అందుకోబోతే చిక్కదు. ఆ మహాప్రకాశమాన సౌందర్యరాశిని అరనిముషంచూశాను. కళ్ళు జిగేలు మన్నాయి. ఒళ్లు సెగలు పొగలై మండింది. చూడలేక కళ్లుమూసుకుని మరుక్షణం మేలుకున్నాను. కలలో కనిపించింది సత్యం. తెల్లగా, చల్లగా వుంది. తెల్లవారి తెలుసుకుందా మనుకున్నాను. నా చెలిని తెల్లారినట్లుంది; తనకూ నాకూ తేడా, శతాంశం కేశంలో; ఆ కొస్తలో ఎద్దంత తెరగట్టి, అవతలివేపు కూర్చుంది. ఎలా వుందో చెప్పలేక పోతున్నాను. జ్ఞాపకంసరిగ్గా లేదు. దాన్ని వర్ణించడానికి ఒక్కటే మాటవుంది. ఆ ఒక్కటి గుర్తుకువస్తే, అబ్బా! ఎంత బాగుంటుంది!

'సత్యసందర్శనం' అనే శీర్షిక క్రింద, కుందుర్తిగారు వ్రాసిన కొన్ని కవితా భావా లివి. హృదయానికి హత్తుకుపోయే ఈ కవితలో ఉన్నది నిప్పులాంటి నిజం. 'సత్యం' అంటే ఏమిటో తెలుసుకుందామని యుగయుగాలుగా మానవుడు చేస్తున్న అన్వేషణకు ఈ గీతం ప్రతి ధ్వని. అందర్నీ వలపిస్తూ, అందుకోబోతే అందని ఈ సత్యం నానాటికి రంగులు దిద్దుకుని, నా నా రూపాల్లో సాక్షాత్కరిస్తో వుంటే, ఏది సత్యమో ఏది కాదో తెలుసుకునే వివక్షణ కోల్పో యిన మానవుడు జీవితపు చీకటి పొరల్లో క్రిందు మీదవుతున్నాడు. క్రీస్తుకు పూర్వం నుంచీ ఉన్న, ప్రపంచ చరిత్ర పుటల్లో, మహా జ్ఞానిగా స్వర్ణాక్షరాలతో లిఖించబడ్డ సొలమన్ రాజు సహితం దాదాపు ఇదే మాటంటాడు—"జ్ఞానాభ్యాసము చేసికొందునని నేననుకొంటినిగాని అది నాకు దూరమాయెను. సత్యము దూరముగాను బహు లోతుగాను ఉన్నది. దాని పరిశీలన చేయగలవాడెవడు?" మహా జ్ఞాని కూడా సత్యం పొరల్లోకి జొరపడలేక పోయాడు.

"జ్ఞానులను వెక్కిరించడానికి వెర్రివారిని తన వారిగా ఏర్పరచుకొన్న దేవుడు." ఈ రహస్యాన్ని మామూలు మానవులకు ఎప్పుడో చెవిలో వూదాడు. కాదు వేదికల మీదే విరా ఘాటంగా చెప్పాడు—"నేనే సత్యమును" ఆకారం లేని 'సత్యం' తో సతమత మయే మానవ కోటి సమస్యకు సులభమైన పరిష్కారం, యేసుక్రీస్తు చెప్పిన "నేనే సత్యమును" అనే మాట. మొదట వ్రాసిన కవితా భావాల్లో సత్యానికి ఈ క్రీస్తును సరిపోల్చి చూసుకుంటే, యోచించ గలిగిన వారికి నిజం చప్పున తెలిసిపోతుంది. సత్యాన్ని వర్ణించడానికి ఉన్న ఆ ఒక్క మాట— "యేసుక్రీస్తు" అని నమ్మి ఆయన్ని స్వంత దైవంగా స్వీకరించిన వాళ్ళ జీవిత చరిత్రలు, ఆ నిజానికి అక్షరాలు చెరగని సాక్ష్యాలు. సత్యం మానవావతారుడైన యేసుక్రీస్తు రూపంలో నీ ముందు సాక్షాత్కరిస్తూవుంటే, తిరస్కరించి సాగిపోబోకు నేస్తం. ముందుకుపోతే, ముసిరిన చీకట్లతో సతమత మవాలి. క్రీస్తును నమ్మి, నీ జీవితంలో ఇక్కడే స్వర్గాన్ని రుచి చూడు. మరణించాక వచ్చే స్వర్గాన్ని మననం చేసుకుంటూ జీవించు. ఈ అపూర్వ అవకాశాన్ని మాత్రం చేజేతుల జారవిడుచుకోకు.

రానున్న వారం మీ కోసం మరొక రత్నాలరాసి.

— ఎన్. జయకుమార్రావు, ఎం. ఎ.

ఉచితం ఉచితం ఉచితం

మీ ఇంట్లో కూర్చుని బైబుల్ పరిశోధనమీద చక్కటి సర్టిఫికేటు పొందాలన్నా, బైబుల్‌కి సంబంధించిన అందమైన విలువగల పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుమీద మీ అడ్రస్‌తో స్పష్టంగా వ్రాయండి. పోసు ఖర్చులుకూడా మావే.

ఇదీ అడ్రస్:
ఎస్. జాన్ డేవిడ్
నిర్వాహకుడు
పోస్టు బాక్సు: 320
గుంటూరు-4.

19 మీటర్లమీద ప్రతిరాత్రి 7.15 గం॥లకు సువార్తవాణి రేడియో కార్యక్రమాలు వినండి.

19 th Gospel Message Inserted by S. John David Chilakaluripet, Guntur Dt.

వీడవాలని ఆదేశమిస్తుంటున్నదనీ, భూమిమీద కేంద్రం అధికారులు చెప్పారు.

"నా అడుగులు దిగిపోవడం లేదు. నేను బాగా నడవ గల్గుతున్నాను. అయితే నేను జాగ్రత్తగా చూసుకొని నడవాలి." అని అంటూ తరువాత దిగిన ఆల్డెన్ బీన్‌తో అంటున్నాడు.

కాన్రాడ్ ముసి ముసి నవ్వులు నవ్వుతుంటూ తనలో తానే మాట్లాడుతున్నాడు. "అరె ఇక్కడో బండ ఉందే!... అవే, మళ్ళా ఇంకో బండా? ఓరి నాయనో! నా వళ్ళంతా దుమ్ము కొట్టుకు పోయిందే." అని మాట్లాడుకున్నాడు.

భూమ్యాకర్షణ శక్తిలో చంద్రుని గురుత్వాకర్షణ శక్తి ఆరవ వంతు మాత్రమే! అందువల్ల భూమ్మీద నడిచినట్లు సాఫీగా నడవడం సాధ్యపడదు. అతను బాగా వంగి నడవడం భూమ్మీదకు బాగా కన్పించింది.

చంద్రోపరితలం నుండి రంగు చిత్రాలను పంపడం ఇదే ప్రథమం.

శిలల్లో గాజులాగ మెరుస్తూ ఉండడం తనకు కన్పించిందని కాన్రాడ్ అనగా, "అవును నాకూ అలాగే కన్పిస్తున్నాయి" అని అన్నాడు బీన్.

నవంబరు 20 వ తేదీనకూడా వారిద్దరూ చంద్రునిపై నడిచారు. వారు చంద్రునిపై మొత్తం ఏడు గంటలు నడిచారు.

వివిధ చంద్రమండలంపై రెండు తడవలు తిరగడంలో మైలున్నరపొడవున వారి కాలి నడకలు గుర్తులేర్పడినవి. తమ యానానికి చిహ్నంగా వారొక పటకాన్ని, ఒక అణు శాస్త్రీయ కేంద్రాన్ని నెలకొల్పారు.

కాన్రాడ్ నడుస్తున్నపుడొకసారి పడిపోయాడు. పిల్లాడికి చంద్రునిపై పడిపోవడం చాల ప్రమాదమే అయినా అదృష్టవశాత్తు అతనికేమీ హాని జరగలేదు. బీన్ అతణ్ణి లేవదీశాడు. "మేమిప్పుడు బొగ్గు గని కార్మికుల్లా ఉన్నాం" అని కాన్రాడ్ చెప్పాడు. వారి శరీరానికి చంద్రధూళి బాగా అంటుకుంది.

వారు సర్వేయర్ నౌక ఉన్నచోటికి వెళ్ళి, దానికి అమర్చబడిన టెలివిజన్ కెమేరానూ, ఇతర భాగాలనూ పైకి తీసుకువచ్చారు. ఈ నౌకలో అమర్చబడిన టెలివిజన్ కెమేరా అనేక చిత్రాలను భూమ్మీదకు పంపింది. సర్వేయర్ నౌక ఏమీ దెబ్బ తినలేదు. దానిపైన కాస్త ధూళిమాత్రం పడింది. వాతావరణం ఏమీ లేకపోవడం వలన యథాతథంగా ఉంది. వారు నౌకను శుభ్రంగా తుడిచి, ఫోటోలు తీశారు.

## టెలివిజన్ యంత్రం వైఫల్యం

వారు తమకు వప్పజెప్పిన యంత్రాలన్నింటినీ నెలకొల్పారు. కాని వారు టెలివిజన్ యంత్రాన్ని అక్కడ నెలకొల్పడంలో విఫలమయ్యారు. ఆ టెలివిజన్ కెమేరా మొదట్లోనే చెడిపోయింది. దాంతో భూమ్మీద ప్రేక్షకులకు ఆశాభంగం కల్గింది. ఆ టెలివిజన్ కెమేరా ప్రమాదవశాత్తు సూర్యునివైపు తిరిగి ప్రేలిపోయి ఉంటుందని శాస్త్రజ్ఞుల ఊహ.

వారు అపోలో 11 యాత్రికులకన్నా, ఎక్కువ శిలలనూ, ధూళిని నౌకలోకి చేర్చగలిగారు.

సూర్యకిరణాలు పడుతున్న చంద్రవేక భాగం పుట్టగల వస్తుజాలం "కాషాయవర్ణం"లో మెరుస్తూ కనిపిస్తూంటుందనీ. చక్కగాదున్నిన నేల గుర్తుకు వస్తున్నదనీ, చంద్రోపరితలం బూడిదవర్ణంతో మెరుస్తుందని కాన్రాడ్ తెలియచేశాడు.

చంద్రునిపై శిలాన్ని కొలవడానికి, శిలలను పొర్లించమని ప్రయోగకేంద్రం అధికారులు కాన్రాడ్‌ను కోరారు. ఆ ధ్వనినిబట్టి, చంద్రుని పొరల కట్టడం సాధ్యమవుతుంది. కాన్రాడ్ ఒక పెనురాయిని దొర్లించాడు. బీన్ కొత్తరకం శిలలను శాస్త్రీయ పరికరాలనూ ఫోటో తీశాడు.

కాన్రాడ్ ఒక రాయిని కాలితో తన్నడానికి ప్రయత్నించాడుగాని, చంద్ర గురుత్వాకర్షణశక్తి తక్కువగా ఉన్నందున ఆయన యత్నం ఫలవంతం కాలేదు. చంద్రోపరితలం మెత్తగా ఉన్నదని తెలియజేశాడు.

చంద్రోపరితలంపై వాతావరణ సాంద్రత భూమివాతావరణ సాంద్రతలో పదిలక్షల వంతు కలదని యాత్రికులు అమర్చిన పరికరాలనుబట్టి శాస్త్రజ్ఞులు అంచనా కట్టారు.

వారు మొదటిరోజు నాలుగుగంటలసేపు పరిశోధనలు జరిపినతర్వాత బాగా అలసిపోయారు.

## రంగుఫిల్మును వదలివేసిన ఘటన

వారు, తమ రెండవరోజు పరిశోధనలను తీసిన రంగుఫిల్మును తీసుకురావడం మరచిపోయారు. ఆ విషయంలో వారు నిర్లక్ష్యంచేసినట్లు చెప్పబడుతున్నది.

వారు, నౌకలో ఎక్కిన తర్వాత, భూమ్మీద అధికారులు, రంగు ఫిల్మును గురించి అడిగారు. "తెచ్చాము-కాని అవి నలుపూ-తెలుపూ చిత్రాలు" అని చెప్పారే కాని, ఆ రంగు ఫిల్మును తేవడానికి వారు నౌకలో నుండి దిగలేదు. బహుశా వారప్పటికే బాగా అలసిపోయి ఉంటారు. దిగడానికికూడా ఓపిక లేకపోయి ఉండవచ్చు.

ఏమైతేనేం ఆ కలర్ ఫిల్ము అక్కడే ఉండిపోయింది.... వారు భూమికి తిరుగు ప్రయాణం ఆరంభించారు.

ఇలాంటి సాహస యాత్రలింకా జరగాలనీ, ఇంకా విజ్ఞానశాస్త్రం పురోగమించాలనీ, ఈవిజ్ఞానం విశ్వశాంతికి వినియోగపడాలనీ మానవాళి కోరుతున్నది.

మరొక మహత్తర విజయం సాధించిన ఈ అమెరికన్ చంద్ర యాత్రికులకు జేజేలు!

కపియార్.

## చిన్నారి మనసు

(13 వ పేజీ తరువాయి)

కోసం యితర రాష్ట్రంలో సీటుకోసం డొనేషన్ కట్టాము. బయట రాష్ట్రం వాళ్ళకు సీటు యివ్వకూడదని వాళ్ళు అనుకుంటే నేనెలా చదవగలను. నేను విదేశాలకు కూడా వెళ్ళి చదువుకుని గొప్పవాడిని కావాలని ఎన్నోసార్లు అన్నారు. ఇండియా వాడిని కదా అని వాళ్ళు రానివ్వకపోతే నా కోరిక ఎలా తీరుతుంది.

నాన్నా మీరు చేయలేనివాటిని గురించి మిమ్మల్నేమి అనలేము. కాని మీరు చేయగలిగినంత వరకూ యితరులను హింసించకండి. నిన్న మీ చర్యవల్ల వీళ్ళెంత యిబ్బంది పడ్డారో కూడా మీరు ఊహించలేరు. మీలాగ ప్రతివాళ్ళు అనుకుంటే చివరకు మనింట్లో మనం తప్పితే ప్రక్క వీధికి కూడా వెళ్ళలేము.

ఉన్న వూళ్ళోనే పుట్టి పెరిగి అక్కడే జీవితాలు గడిపివేసే రోజులు పోయాయి. ఎవరికి ఎక్కడ అవకాశం వస్తే అక్కడే ఉండిపోతున్నారు...

"అయితే నువ్వు గిపుడు ఏమంటావ్" అన్నాడు యానయ్య మధ్యలో అందుకుని.

'ఒక్కటే మాట చెపుతున్నా వినండి. ఇక్కడ సామాను మనింట్లో జాగ్రత్తగా సర్దించి యిదివరకు ఎలా ఉండేదో అలానేచేయించండి. మీరో, అమ్మో ఎవరయితే వీరిని యిలు ఖాళీచేయమన్నారో వాళ్ళే వచ్చి వీళ్ళను తీసుకు వెళ్ళండి. వాళ్ళతోపాటు నేనూ వస్తాను. మీకీ పని మనస్ఫూర్తిగా యిష్టమైతేనే చెయ్యండి. లేకుంటారా నేను యెక్కడో ఒకచోట బ్రతక్కపోను. మరి శలవు" అంటూ వెనుదిరిగి వచ్చి యథాస్థానంలో కూర్చున్నాడు రవి.

★

